
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ఏకలవ్య కళాశాలలో పరీక్షకేంద్రాన్ని తనిఖీచేసిన కలెక్టర్



**కొడవలూరు మార్చి 15 ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ మొదటిరోజున పరిక్షలు తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు బుధవారం కొడవలూరు మండలంలో పెయ్యలపాలెంగ్రామ పంచాయితీలోని ఎకలవ్య గురుకుల కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన కళాశాల ప్రిన్సిపాల్‌తో పలు అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అందులో మొదటిగా ఇంటర్‌మీడియేట్ పరిక్ష పత్రాల సెట్స్ అమలు దిశ నిర్దేశాల తీరును అడిగి తెలుసుకున్నారు. తదుపరి అయన ఉదయం 9;30 నుంచి 10;30 నిమిషాల వరకు ఇంటర్నేట్ సౌలభ్యం నిలిపివేస్తే ఎమైన అభ్యంతరాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ఇన్‌జివిలేటర్స్‌ను ఏవిధంగా ఏర్పాటు చేసేరు అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు రమాదేవి, కళాశాల ప్రిన్సిపాల్ విష్ణుప్రియా, కొడవలూరు ఎస్సై సుబ్బరావు తదితరుల పాల్గోన్నారు.

## పిహెచ్‌సిని తనిఖీ చేసిన జిల్లా అధికారి



**సీతారామపురం మార్చి 15 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని బుధవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పెంచలయ్య ,జిల్లా ఫ్లోరోసిన్ కనసెల్టెంట్ డాక్టర్ దివ్యా సీతారామపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో తనీఖిలు నిర్వహించారు.పిహెచ్‌సిలోని డెలివరిరూంను ల్యాబ్‌ను తనీఖి చేసి పిహెచ్‌సి లో డెలివిరీలు పెంచాలని ల్యాబ్ నందు అన్ని రకాల పరీక్షలు చేయాలని సూచనలు చేయడం జరిగింది.అనంతరం సిబ్బందికి ఫ్లోరోసిన్ బాదిత గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు సమావేశం నిర్వహించారు. ఫ్లోరిసిన్ బారిన పడకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి మరియు ఫ్లోరిసిన్‌తో బాధపడుతున్న 4 గురు నడవలేని వారికి వాకర్స్ ఇవ్వడం జరిగింది.ఈకార్యక్రమంలో డాక్టర్ స్వప్న సిహెచ్ఒ బి మంజుల, ఎంపిహెచ ఇఒ షేక్ అబ్దుల్ మజీద్,ఫార్మసిస్టు కృష్ణయ్యా, ఎంఎల్‌హెచ్‌పిఎస్,ఎఎన్ఎంలు, ఎంపిహెచ్ఎస్,ఫ్లోరిసిన్ గ్రామాల ప్రజలు పాల్గోన్నారు.

## పన్ను వసూళ్ల లక్ష్యాలను వందశాతం పూర్తి చేయండి



**నెల్లూరు కార్పొరేషన్,మార్చి15,ప్రభాతవార్త** నగరపాలక సంస్థ పరిధిలో ఆస్థి,కుళాయి,డ్రైను,ఖాళీస్థలం,వాణిజ్య ప్రకటనల పన్నులతో పాటు ప్రతిఇంటి నుంచి యూజర్ చార్జీల వసూళ్లకై నిర్ధేశించిన లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలని అన్ని విభాగాల ఉన్నతాధికారులకు కమీషనర్ హరిత ఆదేశించారు.నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులతో కార్యాలయంలోని సమావేశ మందిరంలో కమీషనర్ బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.నగరపాలక సంస్థ ద్వారా అందిస్తున్న వివిధ సేవలను నిర్దిష్ట సమయంలోపు పూర్తి చేయాలని కమీషనర్ సూచించారు.కార్పొరేషన్ జారీ చేసే ట్రేడ్ లైసెన్స్‌ల ఆవశ్యకతపై వ్యాపార వర్గాలకు అవగాహన పెంచి,నగర వ్యాప్తంగా అన్ని షాపులను లైసెన్స్‌ల పరిధిలోకి తేవాలని శానిటేషన్ విభాగం అధికారులను ఆదేశించారు.క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి నుంచి ప్రణాళికాబద్ధంగా చెత్తను సేకరించాలని,యూజర్ చార్జీల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సచివాలయాల వారీగా నిర్ధేశించిన పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కమీషనర్ ఆదేశించారు.సెప్టిక్‌ట్యాంక్ క్లీనింగ్ వాహనాల నిర్వహకులు సేకరించిన మురుగు వ్యర్ధాలను నిర్దేశించిన శుద్ధి నీటి కేంద్రంల్లో మాత్రమే విదిలేలా అధికారులు పర్యవేక్షించాలని కోరారు.కాలనీలకు సమీపంలో,రోడ్ల వెంట సెప్టిక్‌ట్యాంక్ వ్యర్ధాలను వదిలినట్లు తమ దృష్టికి వస్తే ఆయా వాహనాల యజమానులకు నోటీసులు అందజేయాలని ఆదేశించారు.లబ్దిదారుల భాగస్వామ్యంతో నిర్మిస్తున్న గృహాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు లేఅవుట్ల నిర్మాణ పనులు,అభివృద్ధి పనులను పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు.విద్యుత్తు,వీధి దీపాలు,మంచినీరు,డ్రైన్లు,రోడ్డు మార్గాలు,పచ్చదనం వంటి మౌళిక సదుపా యాలను కల్పించి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉగాది నాటికి లబ్ధిదారులకు గృహాలను కేటాయించాలని కమీషనర్ సూచించారు.

**యాడ్ ఏజెన్సీల పన్నులను వసూళ్లు చేయాలి...** వివిధ యాడ్ ఏజెన్సీల పన్నుల బకాయిలను ప్రణాళికాబద్ధంగా వసూలు చేసి కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేయాలని అధికారులను కమీషనర్ ఆదేశించారు.వాణిజ్య ప్రకటనల ప్రదర్శనలకు నగరపాలక సంస్థ సూచించిన మార్గదర్శకాలను యాడ్ ఏజెన్సీలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు,సిబ్బంది పర్యవేక్షించాలనిసూచించారు.

**రీ సర్వే పనులను వేగవంతం చేయాలి** సచివాలయ అడ్మిన్,విఆర్ఓ,ప్లానింగ్ కార్యదర్శులను సమన్వయం చేసి రీసర్వే పనులను వేగవంతం చేఆయలిన సర్వేలో అన్ని వివరాలను సమగ్రంగా పొందుపరచాలని కమీషనర్ ఆదేశించారు.సచివాలయాల వారీగా రీసర్వే పనులను పూర్తి చేసి,రికార్డులను పదిలపరచాలని కమీషనర్ సూచించారు.పన్ను వసూళ్లలో సచివాలయ కార్యదర్శులకు లక్ష్యాలను నిర్ధేశించాలని,లక్ష్యాలు పూరి్త చేయనివారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు.అధికారులంతా కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు కృషి చేయాలని కమీషనర్ కోరారు.ఈ సమీక్ష సమావేశంలోడిప్యూటీ కమీషనర్ చెన్నుడు,అన్ని విభాగాల ఉన్నతాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సెర్ఫ్ సిఇఓను మర్యాద పూర్వకంగా కలిసిన కమీషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మార్చి15,ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీల సంక్షేమశాఖ ప్రత్యేక అధికారి,అడిషనల్ సిసిఎల్ఎ కమ్ సెక్రటరీ,సిఇఓ సెర్ఫ్,ఎఎమ్ డి ఇంతియాజ్,ఐఎఎస్‌ను నెల్లూరు నగరపాలక సంస్థ కమీషనర్ డి.హరిత స్థానిక మినర్వా గ్రాండ్ హోటల్‌లో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# ప్రారంభమైన ఇంటర్ పబ్లిక్ పరీక్షలు

### -తొలిరోజు గైర్హాజరైన 839మంది విద్యార్థులు

### -బిట్రగుంట జిజెసీలో విద్యార్థి డీబార్





**నెల్లూరు,మార్చి15 ప్రభాతవార్త-విద్య** బుధవారం ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమైయ్యాయి. 95 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9గంటలనుండి మద్యాహ్నం 12 గంటలవరకు నిర్వహించిన పరీక్షల్లో జనరల్ విద్యార్థులు 27151మంది హాజరు కావాల్సి ఉండగా 26464మంది హాజరైయ్యారు. 687మంది గైరా జరైయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 1714మంది హాజరు కావాల్సి ఉండగా 1562మంది హాజరైయ్యారు. 152మంది గైర్హాజరైయారు. మెత్తంగా తోలిరోజు 839మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైయ్యారు. కాగా పరీక్షలు జరుగుతున్న కేంద్రాలను ఉన్నతాధికారులు తనిఖీచేశారు. చంద్రశేఖరపురంలోని ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కెవిఎన్.చక్రధర్‌బాబు తనిఖీచేశాగా కావలి, బిట్రగుంటలోని పరీక్షాకేంద్రాలను ఇంటర్‌బోర్డు అధికారిణి ఎస్.శేషుకుమారి తనిఖీచేశారు. బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాల్ ప్రాక్టీసుకు పాల్పడుతున్న ఓ విద్యార్ధిని ఆమె డీబార్ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల కన్వీనర్, ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి టి.వరప్రసాద్ మాట్లాడుతు విదా ర్యర్థులు ప్రశాంతంగా పరీక్షలకు రాసేందుకు అవసరమైన అన్నీ చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. అధికారులు, కళాశాల నిర్వాహకులు బోర్డు నిభందనల మేరకు నడుచుకుని పరీక్షలు సజావుగా సాగేలా చేయ్యాలన్నారు. నిభందలను అతిక్రమించిన వారిని ఉపేక్షించబోమని స్పష్టంచేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అన్నీ కేంద్రాల వద్ద మంచినీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, ప్రధమచికిత్స చేయటానికి కిట్స్ ఏర్పాటుచేశామన్నారు. దూరప్రాంత విద్యార్థులు సమయానికి కేంద్రాలకు చేరుకునేందుకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతుందన్నారు. కేంద్రాలోనికి సెల్‌ఫోన్స్, ఎలక్ట్రానిక్స్ పరికరాలను పూర్తిగా నిషేదించామని, సూపరింటెండెంట్ మాత్రమే బోర్డు ఇచ్చిన సెల్‌పోన్‌ను నిర్ణీత సమయం వరకు వినియోగించేవీలు ఉంటుందన్నారు. అనంతరం నగరంలోని డికే, సర్వోదయ కళాశాలలను ఆయన తనిఖీచేశారు. అలాగే జిల్లా వృత్తివిద్యాశాఖ అధికారి, ప్రత్యేక బృందాలు, డిఈసీ సభ్యులు 75కేంద్రాలను తనిఖీచేశారు. కాగా ఒక్క నిముషం ఆలస్యమైనా కేంద్రాలోనికి అనుమతించబోమన్న అధికారుల ఆదేశాలు ఉండటంతో విద్యార్థులు నిరీ ్ణతసమయానికంటే ముందుగానే కేంద్రాలకు చేరుకున్నారు. అక్కడక్కడగా చివరి నిముషంలో విద్యార్థులు ఉరుకుల పరుగులమీద కేంద్రాలకు చేరుకున్నారు.

# చేనేతరంగాన్ని ప్రోత్సహించాలి



**నెల్లూరు,మార్చి15 ప్రభాతవార్త-విద్య** చేనేత వృత్తిని, చేనేత కార్మికులకు ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ కెవిఎన్. చక్రధర్‌బాబు పిలుపునిచ్చారు. రా ష్ట్ర చేనేత, జౌళీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టేట్‌హ్యాండ్‌లూమ్ ఎక్స్‌ఫో-2023 చేనేత వస్త్రాల ప్రదర్శన,అమ్మకం ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని రిబ్బన్ కట్‌చేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత కొన్నేళ్లుగా చేనేత వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న కార్మికులను ఆదుకునేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్ర మాలను అమలు చేయటం జరిగిందన్నారు. ఈ విధమైన ఎక్స్‌పోలను తరచుగా ఏర్పాటుచేయటం ద్వారా చేతనే కార్మికులకు కొంతమేర ప్రోత్సాహకం అందినట్లు అవుతుందన్నారు. దీనితో వారి జీవన పరినామం మెరుగు అవుతుందన్నారు. ప్రజలు కూడా చేనేత వస్త్రాలను విరివిగా కొనుగోలు చేసి కార్మికులను ఆదుకోవాలన్నారు. రెండువారాల పాటూ ఈ ఎక్స్‌పో అందుబాటులో ఉంటుందని తెలిపారు. జౌళీశాఖ అధికారి ఆనందకుమార్, నాబార్డు అధికారి రవిసింగ్, బిసి వెలే ్ఫర్ అధికారి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల వద్ద భద్రతాచర్యలను పరిశీలించిన ఎస్పీ



**నెల్లూరు క్రైమ్,మార్చి15,ప్రభాతవార్త** బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్ పరీక్ష కేంద్రాలలో సర్వోదయ జూనియర్ కళాశాల,విశ్వసాయి జూనియర్ కళాశాల,విశ్వసాయి జూనియర్ కళాశాలలను సందర్శించి పరీక్షా కేంద్రాల వద్ద తీసుకున్న భద్రతా చర్యలు,సిసికెమెరాల పనితీరు,పరిక్షలు జరుగుతున్న విధానంను పరిశీలించిన జిల్లా ఎస్పీ విజయరావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న 82ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద పట్టిష్టమైన బందోబస్తుఏర్పాట్లు చేయడం జరిగింది.పరిక్షా కేంద్రాల చీఫ్ సూపెరింటెండ్స్ ,ఇతర అధికారులు అనుసరించవలసిన నిబంధనలపై పలు సూచనలు చేశారు.పరీక్షా కేంద్రాల పరిసరాల్లో బయట వ్యక్తులు,అనుమానస్పద వక్తులు ఉండరాదు.అన్ని పరిక్షా కేంద్రాల్లో 144సెక్షన్,సిఆర్‌పిసి అమలులో ఉన్నందున గుంపులుగా ఉండకూడదన్నారు. ప్రశ్నాపత్రాల తరలింపు,సమాధాన పత్రాలు డిపాజిట్ చుయ్యడానికిత గిన ఎస్కార్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని,అధికారులకు వారికి కేటాయించిన విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరగడానికి పోలీస్‌శాఖ తరుపునుండి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.ప్రవేశ ద్వారం వద్ద ఉన్న సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు,బంధువులు మరియు ఇతరులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించకూడదు.పరిక్షా కేంద్రాల్లోకి విద్యార్థుల హాల్‌టికెట్లు సరిచూసుకున్న తర్వాతే అనుమతించాలన్నారు.పరీక్షలకు హాజరైయ్యే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అవసరమైన కనీస వతులు సమకూర్చాలని సంబంధిత అధికారులకు సూచనలు.పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా,ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఉండేలా సంబంధిత పోలీస్ అధికారులకు తగు సూచనలు అందించారు.ఈ తనిఖీలో నగర డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి,స్పెషల్ బ్రాంచ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుబాబు,తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ శాఖలో 'అవినీతి పాగ' ?





**సైదాపురం,మార్చి 15 ప్రభాతవార్త** సైదాపురం మండలంలో పంచాయతీరాజ్‌శాఖ అధికారుల అవినీతికి అడ్డుఅదుపు లేకుండా పోతోంది. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల నిర్మాణానికి నిధులు మంజురూ చేసి నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తెచ్చే ప్రయత్నం చేసు ్తంటే స్థానికంగా ఉండే అధికారులు మాత్రం ఆ ప్రయత్నాలను నీర్చుగార్చే విధంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సైదాపురం మండల పరిధిలో నూతనంగా 19 సచివాలయ భవనాలు,19 రైతు భరోసా కేంద్రాలు, 19 వైయస్ఆర్ గ్రామ వైద్యఆరోగ్యకేంద్రాల నిర్మాణానికి అవసరమైన షుమారు రూ.15 కోట్ల 6లక్షల నిధులను మంజూరు చేసింది. ఆ దిశగా పనులు వేగవంతం చేయాలని జిల్లా అధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. ఒక్కో సచివాలయాలనికి 1200 బస్తాల సిమెంటు, రైతుభరోసా కేంద్రానికి 800 బస్తాలు, ఆరోగ్య పరిక్షా కేంద్రానికి 700 బస్తాల సిమెంటును నిర్మాణ అవసరాలకు ఇచ్చారు.ప్రభుత్వం పలు కంపెనీలతో ఒప్పందం చేసుకుని పంచాయతీరాజ్‌శాఖ అధికారుల పర్యవేక్షణలో కాంట్రాక్టర్లకు సిమెంటు సరఫరాకు ఒప్పందాలు జరిగాయి. సిమెంటు బస్తాల వినియోగం, భవన నిర్మాణాల పురోగతిపై ఎప్పటికప్పుడూ వైయస్ఆర్ నిర్మాణ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలి. కానీ అధికారులు చేతివాటం ప్రదర్శించి కొంత మంది కాంట్రాక్టర్లకు సిమెంటు బస్తాలు సరఫరా చెయ్యకుండానే సరఫరా చేసినట్లు ఎం.బుక్‌లో నమోదు చేసి సిమెంటు బస్తాలను దారి మళ్లించి ప్రయివేటు వ్యక్తులకు విక్రయించి సొమ్ముచేసుకుంటున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. కొన్ని చోట్ల రైతు భరోసా కేంద్రాలు, సచివాలయ భవన నిర్మాణాలు పునాదుల దశలో ఉండగానే ఆభవనాలు పూర్తయినట్లు వైయస్ఆర్ నిర్మాణ్ పోర్టల్ తప్పుడు రిపోర్టులను పొందుపరుస్తున్నట్లు అధికార వర్గాల్లో చర్చనడుస్తోంది. మండలంలోని రామసాగరం పంచాయతీలో రైతు భరోసా కేంద్రం పునాదులు తవ్వి వదిలివేసి నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతంలోని ఖాళీ స ్థలంలో నిరా ్మణం జరిగినట్లు చూపి దిఇండియా సిమెంటు 20 మెట్రిక్ టన్నులు అంటే 400 సిమెంటు బస్తాలు కాంట్రాక్టర్‌కు అందిచినట్లు రికార్డులలో చూపారు. వైయస్ఆర్ గ్రామ వైద్య కేంద్రం నిర్మాణం ఎక్కడ నిర్మించాలో నిర్ణయించకుండానే నిర్మాణం జరుపుతున్నట్లు ఎం.బుక్‌లో నమోదు చేసి సిమెంటును కాజేస్తున్నారు. చికవోలు గ్రామంలో రైతుబరోసా కేంద్రానికి 400బస్తాలు, వైయస్ఆర్ గ్రామ వైద్య ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి 400 బస్తాలు ఇచ్చి పనులు జరిపినట్లు రికార్డులలో పొందుపరిచి కాంట్రాక్టర్లకు మాత్రం ఒక్కబస్తాకూడా చెందనివ్వకుండా సిమెంటును అధికారులు దారిమళ్లించినట్లు తెలుస్తోంది. దారి మళ్లిన సిమెంటు ధర మార్కెట్‌లో సుమారు రూ.కోటి వరకు ఉంటుందని తెలుస్తోంది. పోతేగుంటలో ఇంతవరకు ఆర్‌బీకే కేంద్రానికి స్థలాన్ని కేటాయించలేదు. కానీ 400 బస్తాలు ఇచ్చినట్లు నమోదుచేశారు. ఇదిలా ఉంటే కాంట్రాక్టు పొందిన కాంట్రాక్టర్లకు పంచాయతీరాజ్‌శాఖ సకాలంలో సిమెంటును సరఫరా చేయకపోవడంతో కాంట్రాక్టర్లే సొంతంగా సిమెంటును కొనుగోలు చేసి నిర్మాణాలు పూర్తి చేస్తున్నారు. కాంట్రాక్టర్లు సొంత ఖర్చులతో పూర్తి చేసిన భవనాల వివరాలను సేకరించి వాటికి పంచాయతీరాజ్‌శాఖ ద్వారా సిమెంటు సరఫరా చేసినట్లు ఎం.బుక్‌లో నమోదు చేసి సిమెంటు అందివ్వకుండానే అందిచినట్లుగా చూపి కాంట్రాక్టర్లకు అధికారులు అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే అధిక రేటు నిర్ణయించి వివిధ ప్రయివేటు పనులకు అధికారులు సిమెంటును దారిమళ్లించి సొమ్ము చేసుకుంటున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది.సిమెంటు గోల్‌మాల్ వ్యవహారంపై విచారణ జరిపితే మరిన్ని అవినీతి లీలలు వెలుగు చూసే అవకాశం ఉంది.

**వివరాలు అడిగి తెలుసుకుంటాను: పిఆర్ డిఇ ఏడుకొండలు**

మండలంలో సిమెంటు గోల్‌మాల్ వ్యవహారంపై ప్రభాతవార్త పంచాయతీరాజ్ డిఇ ఏడుకొండలును వివరణ కొరగా సిమెంటు సరఫరా పూర్తి చేసామని కొన్నిప్రాంతాల్లో సిమెంటు గడ్డకట్టి ఉన్నాయని తెలిపారు.గోల్‌మాల్ జరిగి ఉంటే క్రిందిస్థాయి అధికారులపై విచారంచి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పంచాయతీరాజ్‌శాఖ ఏఇ దయాళ్‌ను పలుమార్లు ఫోనులో సంప్రదించే ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

## ఈనెల 19న ఓపెన్, మహిళల జిల్లా స్థాయి చదరంగం పోటీలు



**బుచ్చి మార్చి 15 ప్రభాతవార్త** కోవూరులోని శ్రీచైతన్య స్కూల్ నందు ఈనెల 19న ఓపెన్ మరియు మహిళలకు జిల్లా స్థాయిలో చదరంగం పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి పి .మస్తాన్‌బాబు తెలిపారు. ఆయా కేటగిరిలలో మొదటి ఐదు స్థానాలలో నిలిచిన చదరంగం క్రీడాకారులను రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు.పూర్తి వివరాలకు 9848147889 నెంబర్‌కి ఫోన్ చేయాలని ఆయన కోరారు.

## గట్టి భద్రత ఏర్పాట్ల మధ్య ఇంటర్ పరీక్షలు

**బిట్రగుంట, మార్చి 15 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం గట్టి భద్రత ఏర్పాట్ల మధ్య ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు ఇంటర్ ప్రథమ సంవత్సరానికి జరిగిన పరీక్షకు విద్యార్థిని, విద్యార్థులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సకాలంలో హాజరయ్యారు. పరీక్షా కేంద్రం వద్ద బిట్రగుంట ఇన్‌చార్జ్ ఎస్ఐ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో పోలీస్ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

## వాతావరణ హెచ్చరికతో రైతుల్లో ఆందోళన

**బిట్రగుంట, మార్చి 15 ప్రభాతవార్త** బోగోలు మండలంలో వాతావరణ శాఖ హెచ్చరికతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మండలంలో పలు గ్రామాల్లో ఇప్పటికే వరి కోతలు మొదలయ్యాయని పంట నూర్పిడి చేసి ధాన్యం రాశులుగా పోసి వున్నారని, మరికొన్ని గ్రామాలలో వారం, పది రోజుల్లో వరి కోతలు మొదలవుతుండటంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వాతావరణ శాఖ మాత్రం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం వల్ల ఈ నెల 16 నుండి మూడు రోజులు పాటు ఒక మోస్తరు నుంచి కోస్తా తీర ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిస్తున్నారు. ఆరుగాలం పండిన పంట వర్షాలు కురిస్తే తీవ్రంగా నష్టపోతామని వారు ఆవేదన చెందుతున్నారు. ధాన్యాన్ని వర్షానికి తడవకుండా కప్పేందుకు పట్టల కొరత వుందని కొనుగోలు కేంద్రాలకు తరలించాలంటే గోతాల కొరత కూడా వుందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం వెంటనే వాతావరణ హెచ్చరికలతో పంట కోసిన ధాన్యపు రాసుల్ని కొనుగోలు కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జిల్లా హ్యుమన్‌రైట్స్ అండ్ అఫెన్సూ కంట్రోల్ కమిటీ అధ్యక్షుడిగా కానగల

**అనంతసాగరం, మార్చి15ప్రభాతవార్త:** హ్యూమన్‌రైట్స్ అండ్ అఫెన్సూ కంట్రోల్‌మిటీ జిల్లా అధ్యక్షునిగా మండలంలోని పాతాళపల్లికి చెందిన కానగల వెంకటరమణయ్య , జిల్లా ఉమెన్ ప్రొటెక్షన్ ఎస్‌సి, ఎస్‌టి, బిసి అండ్ మైనార్టీ చైర్మెన్ గా కానగల పెంచలమ్మను జాతీయ హ్యూమన్‌రైట్స్ అండ్ అఫెన్సూ కంట్రోల్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రటరీ బోయ మద్దులేటి నియమించినట్లు కమిటీ అధ్యక్షుడు కానగల వెంకటరమణ్య బుధవారం తెలిపారు. జిల్లా ఆప్తంగా సాంఘిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉపాది కల్పన కల్పిస్తున్నందుకు , సేవలను గుర్తించి హ్యూమన్‌రైట్ అండ్ అఫెన్సూ కంట్రోల్ కమిటీ జిల్లా చైర్మెన్‌లుగా నియమించడం జరిగిందన్నారు. మధు, దిల్షాద్‌లకు వారు ధన్యవాదాలు తెలిపారు.

## రహస్యంగా సోషల్ ఆడిట్‌లో ఆంతర్యం ఏమిటి

**పొదలకూరు మార్చి 15 ప్రభాతవార్త** పొదలకూరు మండల ప్రజలకు ప్రతిపక్షాలకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండామహాత్మాగాంధీ జాతీయ ఉపాధీహామి పథకం సోషల్ ఆడిట్ రహస్యంగా నెల్లూరులోని పిడి కార్యాలయంలోనిర్వహించడంలో ఆంతర్యమేమిటని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తలచిరు మసా _న్‌బాబు ప్రశ్నించారు. బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతు మండలంలోఎన్‌ఆర్ఇజిఎస్ పనులలో అనేక అక్రమాలు అవకతవకలు జరిగిఉన్నాయని ఇప్పటికే మేము నెల్లూరు ప్రాజక్టు డైరక్టర్ పొదలకూరు ఎంపిడిఓ దృష్టికి తీసుకొని వెళ్లామని అన్నారు. అలాంటప్పుడు ఆయా గ్రామ ప్రజలకు తెలియ కుండా ముందస్తు ప్రకటన లేకుండా రహస్యంగా ఎన్నికల కోడ్ సాకు చూపుతు ఆఖస్మికంగా పిడి కార్యాల యంలో నిర వ్వహించడం పైన అనుమానం వస్తుందని అన్నారు.మండలంలో గతంలో ఎన్నడు జరగని వి ధంగా అధికార పార్టీ నాయకుడు కోట్లరూపాయాల ఉపాధీ నిధులైన ప్రజా సొమ్మును దుర్వినియోగం చేశారు.వాటికి సంబంధించి తమ వద్ద ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని అన్నారు.ఉపాధీహామి పనులలో అవకతవకలకు పాలుపడిన పాత్రదారులు,సూత్రదారులను వదిలే ప్రసుక్తే లేదని అవసరమైతే లోకాయుక్త, న్యాయస్థానాలను ఆశ్రయిమిస్తామని అన్నారు. జగనన్న లేవుట్‌లలోను అవెన్యూ ప్లాంటేషన్‌లోను నిదులు దుర్వినియోగం అయ్యాయని దీనిపై త్వరలో న్యాయస్థానంను ఆ శ్రయిస్తామని అన్నారు.

## టిడిపి గెలుపే ప్రదానాంశం..బొల్లినేని

కలిగిరి,మార్చి15, ప్రభాతవార్త; 2024ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ గెలుపే ప్రదానంగా పనిచేయాలని లోకేస్ చెప్పినట్లు టిడిపి ఉదయగిరి ఇన్చార్జిబొల్లినేని వెంకట రామారావు తెలిపారు.బుదవారం బొల్లినేని హైదరాబాద్‌లోటిటిడి మాజీ చైర్మన్ పుట్టాసుదాకర్ యాదవ్‌తో కలిసి లోకేష్ బాబును కలవడం జరిగిందన్నారు. ఈసందర్బంగా నిన్న జరిగిన యంఎల్‌సి ఎన్నికలు నియోజకవర్గంలో పార్టీ పరిస్తితిపై లోకేష్ బాబు సుదీర్గంగా మాట్లాడడంజరిగిందని ఈసందర్బంగా నియోజకవర్గంలో పార్టీ క్యాడరంతో శక్తికొలది పనిచేయడం జరిగిందని లోకేష్‌దృష్టికి తేవాడంజరిగిందన్నారు. దీనితో లోకేష్ బాబు ఇదేస్పూర్తి 24లోకూడా తగ్గకూడదని చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రి చేయాలనే సంకల్పంతో పనిచేయాలని సూచించినట్లు బొల్లినేని తెలిపారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**కలిగిరి,మార్చి15, ప్రభాతవార్త;**మండల కేంద్రమైన కలిగిరి ఇంటర్ పరీక్షలు ప్రశాతంగా ప్రారంభమైనట్లు ఎపి మోడల్‌స్కూల్ ప్రిన్స్‌పాల్ ఎ. శ్రీను తెలిపారు. బుదవారం ప్రారంభమైన మొదటి సంవత్సరం పరీక్షలకు మొత్తం115మంది హాజరుకావాల్సి ఉండగా 16మంది పైరాజరైనట్లు ప్రిన్స్‌పాల్ తెలిపారు.ఒకేషనల్ విధ్యార్థులు36మంది హాజరు కావాల్సి ఉండగా ఇద్దరు గైరాజరైనారన్నారు.పరీక్షలసందర్బంగా కళాశాల ఆవరణంలో పోలీసులు144సెక్షన్ ఏర్పాటు చేశారని ఆరోగ్యశిబ్బంది అందుబాటులో ఉన్నారని పరీక్షలు రాసే విద్యార్థులకు అన్నిసౌకర్యాలు కల్పించినట్లు ప్రిన్స్‌పాల్ తెలిపారు.

## కలిగిరిలో పొగాకు ధరలు

**కలిగిరి, మార్చి15, ప్రభాతవార్త;** భారత పొగాకు బోర్డు కలిగిరి శాఖపరిదిలో బుదవారం పొగాకు అమ్మకాలు జరిగాయి.ఈ అమ్మకాలకు పొగాకు రైతులుమొత్తం 399పొగాకు బేళ్లు తీసుకురాగా అందులో370 పొగాకు బేళ్లు అమ్మకాలు జరిగాయి. పొగాకు కొనుగోలుకు మొత్తం 7కంపెనీలు పోటీ పడగా అత్యదికంగా ఐటిసి కంపెనీ 223పోగాబేళ్లు కొనుగోలుచేసింది.ఇందులు అత్యదికంగా కేజి ధర రు.200లు పలకగా అత్యల్పంగా రు. 195లు పలికింది.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపుదాడులు

**వింజమూరు,మార్చి15ప్రభాతవార్త:** వింజమూరు మండలం రావిపాడు, కాటేపల్లి అటవీప్రాంతంలో పేకాట ఆడుతున్న స్థావరంపై వింజమూరు ఎస్ఐ జంపాని కుమార్ తన సిబ్బందితో కలసి మెరుపుదాడి నిర్వహించారు. ఈదాడుల్లో 5మంది పేకాటరాయుళ్ళను , 8460రూపాయలు, రెండు బైక్‌లు, 5మొబైల్స్‌ను స్వాధీనపరచుకున్నారు. ఈసందర భంగా ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలు , జూద స్థావరాలపై ఉక్కుపాదం మోపాలని జిల్లా ఎస్పీ విజయారావ్ ఆదేశాల మేరకు కావలి డియస్పీ వెంకటరమణ నేతృత్వంలో కలిగిరి సిఐ సాంబశివరావ్ సూచనలు, సలహాలతో మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు , జూదస్థావరాలపై ప్రత్యేక నిఘా ఉంచి దాడులు చేశామన్నారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్స్ నారాయణ, కృష్ణ, రాజశేఖర్, హో ంగార్డులు దేగా మధు, దేగా సుధాకర్,హుసేన్, రోశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో అందరి సహకారం అభినందనీయం



**వింజమూరు,మార్చి15ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్య ర్థుల విజయం ఆకాంక్షిస్తూ అహర్నిశలు పనిచేసిన ప్రతి ఒక్కరికి మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలి పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న ఓటర్లకు, పార్టీ నాయ కులకు రుణపడి ఉంటానన్నారు.

## ఇంటర్ పరిక్షకు 59మంది హాజరు

**చేజర్ల,మార్చి15ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చేజర్లలోని సివిఆర్ అండ్ ఎస్‌ఆర్‌ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరిక్షలకు 60మంది హాజరు కావాల్సి ఉండగా వారిలో ఒక్కరు గైర్హాజరు కావడంతో 59మంది విద్యార్థులు పరిక్షలకు హాజరయ్యారని చీఫ్ ఎగ్జామినర్ టి.శ్రీధర్ పేర్కొన్నారు. గురువారం ఇంటర్‌మీడియట్ ద్వితీయ సంవత్సరంకు పరిక్షలు జరగనున్నాయని ఆయన పేర్కొన్నారు. పరిక్షా కేంద్రం సమీపంలో 144సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్ఐ మరిడినాయుడు పేర్కొన్నారు.

# వాసవీ సత్రాల చైర్మన్ దేవకిని సత్కరించిన ఆర్యవైశ్యులు

కావలి, మార్చి 15 ప్రభాతవార్త ఆలిండియా ఆర్య వైశ్య సత్రాల చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లను కావలి పట్టణంలోని వైశ్య సోదరులు దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కావలి పట్టణం విష్ణాలయం వీధిలోని మొగళ్ళపల్లి రాజా గోల్డ్ షాపుకు బుధవారం సాయంత్రం విచ్చేసిన దేవకిని ఆర్యవైశ్యులు ఘనంగా సత్కరించారు. ఆయన చేస్తున్న సేవల్ని కొనియాడారు. దేవకి వెంకటేశ్వర్లు వివిధ రంగాల్లో ఎన్నో పదవులు అలంకరించి వాటికి వన్నెతెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు వ్యాపారుల సంఘం అధ్యక్షులు నల్లూరు వెంకట రమేష్, కుదవ అసోసియేషన్ అధ్యక్షులు కనమర్లపూడి వెంకట నారాయణ, వైశ్య యువవ్యాపారవేత్తలు మొగళ్ళపల్లి రాజా, గాదంశెట్టి మధుసూదన్‌రావు, ఓరుగంటి రామకృష్ణ, చలువాదిసత్య, పబ్బిశెట్టి శివ, ఓరుగంటి వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి ఆనంద్, టంగుటూరి రమేష్, పోతుగంటి శ్రీకాంత్, నల్లూరి మనోజ్, నల్లూరి కామేశ్వరరావు, నల్లూరి మాధవ, నల్లూరి రాంప్రసాద్, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్ ఓనర్ చెంచయ్య, తదితర వైశ్య నేతలు పాల్గొని దేవకిని వెంకటేశ్వర్లను ఘనంగా సత్కరించారు.



# పరిక్షా కేంద్రాల వద్ద సిబ్బందికి ఎస్ఐ సూచనలు

**వింజమూరు, మార్చి15ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో ఇంటర్ పరిక్షలు జరుగుతున్న కేంద్రా లను బుధవారం స్థానిక ఎస్ఐ జంపానికుమార్ పరి శీలించారు. పరిక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంకి పలు సూచనలు చేశారు. హాల్ టిక్కె ట్లు కలిగిన విద్యార్థులను మాత్రమే కేంద్రంలోకి అనుమతించాలన్నారు. పరిక్షలు జరుగుతున్న సమ యంలో కేంద్రానికి 100మీటర్ల దూరంలో ఎలాంటి దుకాణాలు తెరవరాదన్నారు. విద్యార్థులకు బయటి వ్యక్తుల నుండి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రశాంత వాతావరణం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అంధుల ఆశ్రమానికి లుంబినీ విద్యార్థుల సాయం

**చేజర్ల, మార్చి15ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చేజర్లలోని లుంబినీ విద్యాలయ విద్యార్థులు నెలూ ్లరు లోని స్వర్ణదీపం ట్రస్ట్‌కు 30వేల రూపాయలను విరాళంగా అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ బిల్లుపాటి రమేష్ ఆధ్వర్యంలో ఈనగదును ట్రస్ట్ నిర్వాహకులకు బుధవారం అందజేశారు. ఈట్రస్ట్ వారు వృద్ధులు, అంధులకు సేవ చేస్తున్నట్లు ట్రస్ట్ తరపున వారికి అవసరమైన అన్ని వస్తువులను కొనుగోలు చేస్తున్న విష యాన్ని విద్యార్థుల దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన చిన్నారుల హృదయాలు తాము దాచుకున్న సొమ్ము నుంచి 30వేల రూపాయలను విరాళంగా అందజేశారు.స్వర్ణదీపం ట్రస్ట్ నిర్వాహకులు , పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# దాతలు తమ కుమార్తె చికిత్సకు సాయం అందించాలని వినతి

**రాపూరు,మార్చి15 ప్రభాతవార్త** నిరుపేదలమైన తమ కు మార్తెకు చికిత్సకు దాతలు ఆర్థిక సాయం ఆందేజేయాలని రా పూరు మండలం నవాబుపేటఎస్‌టీ కాలనీకి చెందిన గిలకపాటి రమణయ్య,పద్మ దంపతులు వేడుకోంటున్నారు. వీరి కుమార్తె పెరిమళ్ల రాజేశ్వరికి 2004లోబెంగుళూరులోని సెయింట్ జాన్సన్ మేడికల్ కాలేజ్ ఆసుపత్రిలో గోంతుకు చెందిన ఆఫరేషన్ నిర్వహించి ట్యూబ్ ఏర్పాటు చేశారు అయితే ఇప్పు డు మరలా గోంతులో కండ అడ్డుపడి ట్యూబ్ లోనుండి గాలి వెల్లక శ్వాస సమస్యలు తలెత్తినట్లు తెలిపారు. రక్తంగడ్డకట్టడం వల్ల ఈ సమస్య ఏర్పడినట్లు వైద్యులు తెలి పారన్నారు. ని రుపేద గిరిజనుల మైన తాము రూ. 11 ఇప్పటి వరకుఖర్చు చేసి చికిత్స చేయించినట్లు తెలిపారు. తమ కుమార్తెకు జీవితాంతం 4 నెలలకు ఒక సారి గోంతులో అమర్చిన ట్యూబుఆఫరేషన్ ద్వారా మార్చుకోవాలని వైద్యులు తెలిపారన్నారు. ప్రస్తుతం ఆఫరేషన్‌కు రూ. 8 లక్షల వరకు ఖర్చు అవుతుందని,నిరుపేదలమైన తమ వద్ద ఆపరేషన్‌కు ఎటువంటి నగదు లేదన్నారు. దాతలు స్పందించి తమ కుమార్తె వైద్య చికిత్స నిమి త్తంనగదు సాయం చేయాలని వారు ప్రార్థించుచున్నారు. సాయం చేసే దాతలు పెరిమల్ల రాజేశ్వరి,అకౌంట్ నెం.9114 4700182,ఆంధ్రప్రగతి గ్రామిణ బ్యాంకు రాపూరు, ఐఎఫ్ఎస్‌సి: ఎపిజిబి0004067,కు లేదా గిలకపాటి జ్యోతి ఫోన్‌పే నెం.8790674352కు లేదా గిలకపాటి రమణయ్య 8897547885 ఫోన్‌పే నెం.కు ఆర్థిక సాయం పంపి తమ కుమార్తె జివితాన్ని కాపాడాలని వేడుకున్నారు.



# ఆరు సెంటర్లలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**కావలి, మార్చి 15 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని ఆరు సెంటర్లలో ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. 2154 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సివుండగా 2060 మంది విద్యార్థులు హాజరయ్యారు. 94 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆర్ఐవో వరప్రసాద్ తెలిపారు. పట్టణంలోని జవహర్ భారతి జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య, శ్రీ సాయి, శ్రీ సాయి కోఆపరేటివ్, నలంద, నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా సెంటర్లను ఏర్పాటు చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఎక్కువ మంది విద్యార్థులు వివిధ ఆలయాల్లో హాల్‌టిక్కెట్లతో పూజలు నిర్వహించారు.



# బుచ్చిలో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**బుచ్చి మార్చి 15 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలో డిఎల్‌ఎన్‌ఆర్ సెంటర్,సెయింట్ మేరీస్ కళాశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశా రు.సుమారు 817 మంది పరీక్షలు వ్రాయాల్సి వుండగా 45 మంది విద్యార్దులు గైరు హాజరైయ్యారు. సిఐ రామారావు,ఎస్ఐ వీరప్రతాప్ పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశారు.సిసి కెమెరాల పర్య వేక్షణలో విద్యార్దులు పరీక్షలు వ్రాశారు.విద్యార్దులకు త్రాగునీరు ఏర్పాటు చేశారు. సెల్‌ఫోన్‌లు,ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతిని నిరాకరించారు. విద్యార్దులు కట్టుదిట్టమైన బందోబస్తు నడుమ పరీక్షలు వ్రాశారు.



# వినియోగదారుల హక్కులను పరిరక్షించాలి

**కావలి రూరల్, మార్చి 15 ప్రభాతవార్త** వినియోగదారుల రక్షణ చట్టంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సామాజిక కార్యకర్త యం.మాల కొండారెడ్డి తెలిపారు. కావలి పట్టణం పాతవూరు మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో ఎక్కడ చూసి నా తూకాల్లో తేడాలు, ధరల్లో వ్యత్యాసాలు, కల్తీల జోరుతో వినియోగదారులు తీవ్రంగా నష్టపో తు న్నారన్నారు. ఐపిసి 224 సెక్షన్ ప్రకారం తూకాల్లో తేడాలు జరిగితే రెండు సంవత్సరాలు జైలు శిక్ష, జరి మానా కూడా వుంటుందని తెలిపారు. వినియోగదారుడు వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి నష్ట పరిహారం కూడా పొందవచ్చునన్నారు. అధికారులు, పౌరసంఘాలు వినియోగదారులను చైతన్యపర్చి వినియోగదారుల హక్కులను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానో పాధ్యాయులు మధుసూదన్, ఉపాధ్యాయులు దయాలత, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కావలి రూరల్ ఎస్ఐ వెంకట్రావును సత్కరించిన బాలకృష్ణ



**కావలి రూరల్, మార్చి 15 ప్రభాతవార్త** కావలి మద్దూరుపాడు మాజీ సర్పంచ్ రావులకొల్లు బాలకృష్ణ బుధవారం కావలి రూరల్ ఎస్ఐ వెంకట్రావు జన్మదినోత్సవం సందర్భంగా ఆయనను కలిసి దుశ్శాలువా, పూలమాలతో సత్కరించి రోజా పూలమొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడారు. విధి నిర్వహణలో విశిష్ట సేవలందిస్తూ ఉన్నతాధి కారుల, సహ ఉద్యోగుల మన్ననలను ఎస్ఐ వెంకట్రావు పొందుతున్నారన్నారు. ఎటువంటి కేసులైనా చాకచక్యంగా పరిష్కరిస్తున్నారన్నారు. సమస్యలపై పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలను సాదరంగా ఆహ్వానించి వారి సమస్యల పరిష్కరిష్కారానికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఎస్ఐ వెంకట్రావు మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని ఆయన కోరారు.

## రాష్ట స్థాయి పోటీలలో జిల్లాకు ప్రధమ పూమ్స్‌ఛాంపియన్




**నెల్లూరుటౌన్,మార్చి15ప్రభాతవార్త** ఈ నెల 10,11,12వ తేదిలలో ఎలమంచిలి,విశాఖపట్నంలో జరిగిన తైక్వాండో రాష్ట స్థాయి పూమ్సీ,క్యోరూగిపోటీలలో నెల్లూరు జిల్లా ప్రధమ పూమ్సి ఛాంపియన్‌షిప్ గెలుసుకుందని, ఈ పోటీలు నెల్లూరు జిల్లా నుండి పూమ్సీ,క్యోరూగిలో49 మంది క్రీడాకారులు పాల్గోన్నారని సబ్ జూనియర్ విభాగంలో పూమ్సే పెయిర్‌లో జి. క్రిష్ణ జిశిత, జి. రంగనాధ్ రెడ్డిలు ప్రథమ బహుమతి సాధించుకున్నారు. పూమ్సే గ్రూపులో చందు,బి.హనీష్,రంగనాధ్ ప్రథమ బహుమతి సాధించుకున్నారు.క్యోరూగిలో సబ్ జూనియర్ అండర్ 27వెయిట్ కేటగిరి నుండి జి.చందు, అండర్ 35 వెయిట్ కెటగిరి నుండి జి.రంగనాధ్ రెడ్డి,ప్రదమ బహుమతి సాధించుకున్నారి అని తైక్వాండ్ ఏషియన్ కోచ్ యు.పవన్ కుమార్, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా, తైక్వాండ్ అసోషియేషన్‌ప్రదానక కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. బుదవారం వారు నెల్లూరు ప్రేస్ క్లబ్‌లో విలేఖర్లతో మాట్లాడుతూ ప్రథమ బహుమతిసాధించిన వారు ఈ నెల 29 నుండి 31 వరకు రాజస్థాన్ జైపూర్ కోటలో జరగబోయే తైక్వాండ్ ఛాంపియన్ షిప్‌కు ఎంపికైనట్లుగాన్యా ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి పి. అచ్యుత రెడ్డి, మరియు సంయుక్త కార్యదర్శి సి. వేణుగోపాలరావులు తెలిపారు. ఈ క్రిడాకారులను యు.పవన్ కుమార్, నెల్లూరు కోస్‌లు సి.సాయి, ఎస్కె ఆస్రాప్,ప్రవిణ్ కుమార్,,జి.లీలా మనికుమారి,తల్లితండ్రులు అభినందించారు.

## మేకపాటిని కలిసిన మెట్టుకూరి



**ఉదయగిరి మార్చి 15 ప్రభాతవార్త** అమరావతిలోని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి నివాసంలో ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులు మెట్టకూరు దనుంజయరెడ్డి చంద్రశేకర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.సుమారు 3 గంటలపాటు చర్చా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతు మెట్టుకూరు ధనుంజయరెడ్డి ఉదయగిరి ఎంఎల్‌సి ఎన్నికలు జరిగిన తీరుపై వివరించారని తెలిపారు. అదే సందర్భంగా రాబోయే ఎన్నికలలో 2024 సంవత్సరంలో సిఎం జగన్‌ను మరోసారి అత్యధిక సీట్లతో సిఎం సీట్లో కూర్చోబెట్టే విధంగా ఎన్నికల కార్యాచరణ రూపొందించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు.ఉదయగిరి నియోజకవర్గంలోని చిన్నిచిన్న ఇబ్బందులు నాయకుల మధ్య ఉన్న మాట వాస్తవమేనని అతిత్వరలోనే ఆ సమస్యలన్నింటిని పరిష్కరించుకొని అందర్ని కలుపుకొని ఎన్నికల సమయానికి ముందుకు వెళతామని ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుస్తారని మెట్టుకూరు ధనుంజయరెడ్డి తెలిపారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గోన్నారు

## ఉపాధి హామీ చట్టం బకాయిల వివరాలు కావాలి



**నెల్లూరు(హరనాథపురం),మార్చి15,ప్రభాతవార్త** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి సంబంధించిన(ఎమ్‌జిఎన్‌ఆర్‌ఇజిఎ)మెటీరియల్ కాంపోనెంట్ కింద ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రప్రభుత్వం రూ.700కోట్లు చెల్లించాల్సి ఉందనే విషయం వాస్త వమేనా అని ఎంపీవేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్రాన్ని కోరారు.రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎంపీ వేమిరెడ్డి ఉపాధి హామీ చట్టానికి సంబంధించిన పలు అంశాలపై వివరాలను తెలియజేయాలని కేంద్రాన్ని కోరారు.మార్చి 13వ తేదీ నాటికి ఆంధ్రప్రదేశ్‌కి చెల్లించాల్సిన బకాయిల వివరాలు కావాలన్నారు.రాష్ట్రానికి సంబంధించిన మెటీరియల్,వేతనబకాయిలు ఎప్పటిలోగా చెల్లింస్తుందని ప్రశ్నించారు. స్పం దించిన కేంద్రమంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి సమాధానంఇస్తూ ప్రస్తుత ఆర్ధిక సంవత్సరం 2022-2023లో (10.03.2023)నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ 6706.08కోట్లు ఉపాధి హామీ ప్రథకం కింద విడుదల య్యాయని తెలిపారు.మెటీరియల్,పరిపాలనా విభాగాల కోసంరూ.2343.46కోట్లతో మొత్తం రూ.819.12 కోట్లు మెటీరియల్ కాంపోనెంట్ కోసం పెండింగ్‌లో ఉన్నాయనితెలిపారు.01.03.2023నాటికి వేతనాలకు సంబంధించి రూ.205.24కోట్లు పెండిగ్ ఉన్నాయన్నారు.రాష్ట్రాలు/ యూటీలకు నిధుల విడుదల ఒక నిరంతర ప్రక్రియ అని తెలిపారు.

## వ్యాపార సముదాయం కోసం ఈ నెల 21న బహిరంగ వేలం



కందుకూరు,మార్చి15,ప్రభాతవార్తకందుకూరు పట్టణ పరిధిలోని ఎన్‌టిఆర్ విగ్రహ సమీపంలో గుడ్‌విల్ ఆక్షన్ ద్వారా పురపాలక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న వ్యాపార సముదాయంలో నిర్మిస్తున్న దుకాణాల వేలంపాటకు ఈనెల 21న ఉదయం11గంటలకు స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పురపాలక సంఘకమీషనర్ మనోహర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4,10,12,13,14,15, 16దుకాణాలు కేటాయింపుకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.వేలంపాటలో మొదటి వాయిదా ఫీజ్ చెల్లించిన వారు అనర్హులని ధరావత్తు 50వేల రూపాయలు చెల్లించాలని ఆస్తివిలువ దృవీకరణ పత్రం 2లక్షలా 50వేల రూపాయలు సమర్పించాలని పేర్కొన్నారు.తుది నిర్ణయం పురపాలక సంఘ కార్యాలయ అధికారులు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్రపతి విందులో పాల్గొన్న బీద మస్తాన్‌రావు



**కావలి, మార్చి 15 ప్రభాతవార్త** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విందులో కావలి మాజీ శాసనసభ్యులు, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, కేంద్ర మంత్రులు, రాజ్యసభ, లోక్‌సభ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో సామాజిక వేడుకలు



**ఉదయగిరి మార్చి 15 ప్రభాతవార్త** ఉదయగిరిలోని ఐసిడిఎస్ ప్రాజక్టు పరిధిలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలలో బుధవారం సామాజిక వేడుకలు ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా బండగాని పల్లి మిని అంగన్ వాడీ సెంటర్‌లో బాలింత పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రభుత్వ బాలింతలకు పంపిణి చేసిన పౌష్టికాహారం అందించి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అంగన్‌వాడీల నుండి ముఖ్యమంత్రి ఎలాంటి సేవలు అందేలా చేస్తున్నారు.అందుతున్న సేవలు ఏమిటి అనే విషయాలు వివరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తల గుజ్జుల సుబ్బరత్నమ్మ,గ్రామస్తులు,గర్బవతులు,పాల్గోన్నారు.

## దళితుల భూముల్ని ఆక్రమిస్తే ఊరుకునేది లేదు



**బిట్రగుంట, మార్చి 15 ప్రభాతవార్త** బోగోలు మండలం బిట్రగుంట పంచాయతీలోని కొండబిట్రగుంట దళితవాడకు చెందిన దళితుల భూమి 60 అంకణాలు అదే గ్రామానికి చెందిన వాకా బాలిరెడ్డి ఆక్రమించారని తక్షణమే దాన్ని ఖాళీ చేసి దళితులకు ఇవ్వకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి హెచ్చరించారు. ఈ మేరకు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం దళితులతో కలిసి ధర్నా నిర్వహించారు. గతంలో పలుమార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఈ 60 అంకణాల స్థలంలో వాకా బాలిరెడ్డి గడ్డి వాములు వేసి ఆక్రమించాడని దీనిపై అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఆ గ్రామ రైతుకు కొందరు నాయకులు మద్దతు పలకడం వల్ల దళితులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ లక్ష్మీనారాయణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దళితులు బొద్దు దాసు, అక్కమ్మ, వాసు తదితరులు పాల్గొన్నారు.

## పటిష్టమైన బందోబస్తు మధ్య పదోతరగతి పరీక్షలు



**సంగం మార్చి 15 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలో ని బాలికల గురుకుల పాఠశాలలో గురువారం ఇంటర్ మీడియట్ ప్రదమ సంవత్సరం పరీక్షలు ప్రారంభం అయ్యాయి. విద్యార్థులు అర్ధగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకొని గదులలో నెంబర్లు చూసుకున్నారు. సిఐ రవినాయక్,ఎస్ఐ నాగార్జునరెడ్డి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు సెల్‌పోన్లు తీసుకోని వెళ్లకుండా పూర్తి స్థాయిలో తనిఖీ లు చేశారు. పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ గూడ్స్ తీసుకొని వెళ్లకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గురుకుల పాఠశాలలో 213 మంది పరీక్షలు వ్రాస్తున్నట్లు సిఐ వారు తెలిపారు.

# అంగన్‌వాడీలో అన్నప్రాసన



**వలేటివారిపాలెం మార్చి 15, ప్రభాతవార్త** అంగన్ వాడీ చిన్నారులకు క్రమం తప్పకుండా ఆరవనెలలో అన్న ప్రాసన చేయించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.సునీత అంగన్‌వాడీ సిబ్బందికి గర్భవతులకు బాలింతలకు సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రతినెలా నిర్వహించే ఈవెంట్‌ల్లో బాగంగా బుధవారం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. సీడీపీవో మాధవీలత నేతృత్వంలో స్థానిక అంగన్‌వాడీ టీచరు జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని చిన్నారుల ఉజ్వల భవిష్యత్‌కు చేపట్టాల్సిన పలు మెళుకవలు తెలియచేశారు. ఆరు నెలలు నిండిన రమాదేవి కుమారుడుకి అన్నప్రాసన చేయించారు. ఈ కార్యక్రమంలో మాలకొండ అంగన్‌వాడీ టీచరు పార్వతితోపాటు పలువురు తల్లులు,బాలింతలు, గర భవతులు పాల్గొన్నారు.










నార్త్ రాజుపాలెంలోని శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పొదుపు మహిళల అస్తుల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ కెవిఎస్ చక్రధర్‌బాబుతో కలిసి సెర్ప్ సిఈవో ఎండి ఇంతియాజ్ పాల్గొన్నారు.